



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం

06 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# హైదరాబాద్‌లో మరో భారీ ఫ్లైఓవర్..
# నడిబొడ్డున "వై" ఆకారంలో.. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

+ నగరంలో భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి ముందడుగు పడింది.
+ హెచ్ఎండీఏ ఈ ప్రాజెక్ట్ నిర్మించనుంది.
+ ఇప్పటికే ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
+ త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి.
+ త్వరలోనే ప్రభుత్వానికి డీపీఆర్ అందనుంది.
+ డీపీఆర్‌కు ఆమోదం తర్వాత టెండర్లను ఆహ్వానించనున్నారు



.హైదరాబాద్ ప్రజలకు భారీ శుభవార్త. నగరం నడిబొడ్డులో మరో భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక ఫ్లైఓవర్లను నిర్మిస్తోన్న విషయం తెలిసిందే. అందులో భాగంగా నాంపల్లి-లక్డీకాపూర్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు "వై" ఆకారంలో భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇప్పటికే డీపీఆర్ తయారీ పూర్తవ్వగా.. త్వరలోనే పరిపాలనా అనుమతులు రానున్నాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎవీణూా) ఈ ప్రాజెక్టును రూపొందిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఫ్లైఓవర్ రూట్ మ్యాప్ ఇదే..ఈ 'వై' ఆకారం ఫ్లైఓవర్ సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ వద్ద నుంచి ప్రారంభం అవుతుంది. అక్కడ నుంచి పబ్లిక్ గార్డెన్, అసెంబ్లీ వెనుక వైపు, రైల్వే ట్రాక్ మీదుగా లక్డీకాపూర్ వరకు విస్తరించి ఉంటుంది. లక్డీకాపూర్ వద్ద రెండు భాగాలుగా విడిపోతుంది. ఇందులో ఒక భాగం మాసబ్ ట్యాంక్ వైపు ఉన్న ఫ్లైఓవర్‌కు లింక్ అవుతుంది. ఇక మరో భాగం ఖైరతాబాద్ వైపు రోడ్డుతో కలుస్తుంది.ం

## కూల్ న్యూస్.. గురువారం తెలుగు రాష్ట్రాల్లోని ఈ ప్రాంతాల్లో వానలు.. ఇదిగో లేటెస్ట్ రిపోర్ట్..




పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.కూల్ న్యూస్.. గురువారం తెలుగు రాష్ట్రాల్లోని ఈ ప్రాంతాల్లో వానలు..

2లో

# మళ్లీ మీరొస్తేనే మా బతుకులు మారేది

- చంద్రబాబు ప్రభుత్వంలో కూడు దొరకడం లేదు
- మీ పాలనలో కడుపు నిండుగా అన్నం తిన్నాం
- చంద్రబాబు ప్రభుత్వంలో మోసపోయాం
- పొగాకు వేలం కేంద్రంలో వైఎస్ జగన్‌తో గోడు వెళ్లబోసుకున్న రైతులు



రాజమహేంద్రవరం: 'మీ పాలనలో కడుపు నిండా అన్నం తిన్నాం సార్.. చంద్రబాబు ప్రభుత్వంలో కూడు దొరకడం లేదు.. గిట్టుబాటు ధరా దక్కడం లేదు.. ఆత్మహత్యలే శరణ్యం సార్..' అంటూ పొగాకు రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు. చంద్రబాబు ప్రభుత్వం నిర్వాకం కారణంగా మద్దతు ధర దక్కక ఆర్థికంగా చితికిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస గిట్టుబాటు ధర దక్కక ఇక్కట్లు పడుతున్న రైతులతో నేరుగా మాట్లాడి ధైర్యం చెప్పడానికి బుధవారం వైఎస్ జగన్ తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలోని పొగాకు కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిమాన నేత వైఎస్ జగన్‌ను చూడగానే కష్టాలు ఏకరువు పెట్టారు.

- మిగతా 2వ పేజీలో



## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి 2 రోజుల పోలీస్ కస్టడీ

- రెండు రోజుల కస్టడీకి అనుమతించిన రంగారెడ్డి జిల్లా కోర్టు
- సహచర శిక్షణ అధికారిణి ఫిర్యాదుతో కేసు నమోదు
- ప్రైవేట్ చాట్స్ బయటపెడతానని బెదిరించినట్లు ఆరోపణలు
- ఆంధ్రప్రదేశ్‌లో గతంలో కానిస్టేబుల్‌గా పనిచేసిన ఉదయ్ కృష్ణారెడ్డి

# విదేశాలకు వెళ్లండి, కానీ తిరిగి రండి

- అమరావతిలో అమృత విశ్వ విద్యాపీఠం స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు
- విద్య, వైద్యం, రాజకీయం వంటివి మిషన్లు, కమిషన్లు ఆశించేవి కావని ఉద్బోధన
- విదేశాలకు వెళ్లండి, నేర్చుకోండి, తిరిగి వచ్చి దేశానికి సేవ చేయాలని పిలుపు
- కృత్రిమ మేధస్సు కన్నా మానవ మేధస్సు, నిజమైన తెలివితేటలు ముఖ్యమని వెల్లడి

2లో



# రష్యా దాడుల్లో కీవ్ కకావికలం

- రాత్రంతా రష్యా క్షిపణులు, డ్రోన్ల దాడి
- 21 మంది దుర్మరణం
- నిలువరించే ఆయుధాలు నిండుకోవడంతో నష్టం: జెలెన్‌స్కీ

కీవ్: గగనతల రక్షణ వ్యవస్థలు బలహీనంగా ఉన్న సమయంలో శత్రుదేశం నుంచి క్షిపణులు విరుచుకుపడితే విధ్వంసం ఏస్థాయిలో ఉంటుందో ఉక్రెయిన్‌కు రష్యా రుచిచూపించింది. మంగళవారం రాత్రి నుంచి పెద్ద సంఖ్యలో బాలిస్టిక్ మిస్సైళ్లు, యాంటీ--షిప్ మిస్సైళ్లు, డ్రోన్లతో ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా సమీప ప్రాంతాలపై రష్యా విరుచుకుపడింది. ఈ దాడుల్లో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. జనావాసాలు, రైల్వేస్టేషన్, ఇ--కామర్స్ సంస్థ, రిటైల్ సంస్థల గిడ్డంగులపై దాడులు జరగడంతో అందులోని కొందరు సిబ్బంది సైతం చనిపోయారు. శిథిలాల కింద మరింత మంది చిక్కుకున్నారని, మరణాల సంఖ్య పెరిగే ఆస్కారముందని



# వైఫల్యాలకు భయపడొద్దు..

+ కఠిన మార్గాన్నే ఎంచుకోండి: అమృత వర్సిటీ స్నాతకోత్సవంలో నారా లోకేశ్
+ అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవం
+ గౌరవ అతిథిగా మంత్రి నారా లోకేశ్... విద్యార్థులకు దిశానిర్దేశం
+ భవిష్యత్ అవకాశాల కోసం ఏపీ విద్యారంగంలో సమూల మార్పులు
+ యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని మంత్రి లోకేష్ ఆకాంక్ష
+ వైఫల్యాలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
+ యువత కలల సాకారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

ప్రపంచం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటం ఇంజనీరింగ్ వంటి నూతన సాంకేతికతలు సరికొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## సమ్మక్క –సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో
# రేవంత్ కుమ్మక్కయ్యారా?

- సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్
- దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్



2లో

# 152 మీటర్ల ఎత్తుకు ఒప్పించండి

- తుమ్మిడిహెట్టిపై కేంద్రమంత్రి పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- తెలంగాణ, మహారాష్ట్ర మధ్య భేటీ ఏర్పాటు చేయండి
- కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్‌తోనూ సీఎం భేటీ



# కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర స్థాయి 2026 అత్యుత్తమ అవార్డు పొందిన- గుర్రం బాలరాజు నేత

**-పోచంపల్లి ఇకత్ సిల్క్ సారీస్ విష్ణుమూర్తి అవతార్ ప్రతిబింబాల గుర్తులకు అరుదైన గౌరవం**

**-గుర్రం బాలరాజును అభినందించిన చేనేత సహకార సంఘం నాయకులు, కార్మికులు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత రంగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన. నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులకు మరియు డిజైనర్లకు శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ రాష్ట్ర స్థాయి పురస్కారం అందిస్తుంది. ఈ అవార్డును సొంతం చేసుకున్న సంస్థాన్ నారాయణపురం చేనేత కార్మికుడు గుర్రం బాలరాజు నేత, పోచంపల్లి ఇకత్ చీరల డిజైన్ లో విష్ణుమూర్తి అవతారంలో శంఖం, చక్రం, వ్యూ, లాంటి డిజైన్లను అపురూపంగా పొందుపరిచి చీరను అందించినందుకు గాను అవార్డుకు ఎంపిక కావడం హర్షనేయమని అంటున్నారు చేనేత నాయకులు, కార్మికులుకొండ లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి చేనేత సామాజిక వర్గానికి చెందిన గొప్ప నాయకుడు దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులను, బహుజనులను ఏకం చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారు. చేనేత రక్షణకు కృషి, అంతరించిపోతున్న చేతివృత్తులను ముఖ్యంగా చేనేత రంగాన్ని కాపాడడానికి ఆయన సహకార సంఘాల వ్యవస్థను బలోపేతం చేశారు1969 తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తునప్రాయంగా రచించిన నికాసైన ఉద్యమకారుడు, ఆయన సేవలను స్మరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఈనెల 7 న ఉత్తమ ప్రతిభ కనబరిచిన చేనేత కార్మికులకు ఉత్తమ అవార్డును అందజేయనున్నారు

# యాదాద్రిలో సురక్షా కా తిరంగా కార్యక్రమంలో సైబర్ అవగాహన కార్యక్రమం

**-డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి- జిల్లా ఎస్పీ**

**-"ముందు ఆలోచించండి -- ఆగండి, పరిశీలించండి, సురక్షితంగా ఉండండి"**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి "సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా భువనగిరి డి.ఎస్.పి రవీందర్ గారి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి పోలీసులచే భువనగిరి పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సైబర్ ఢ ఫోరెన్సిక్ నిపుణులు సందీప్ ముదల్కర్ అత్యంత సమగ్రంగా మరియు ఆసక్తికరంగా పి పి టి ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల తీరుతెన్నులు, సైబర్ నేరగాళ్లు ఉపయోగించే పద్ధతులు మరియు వాటి నుంచి రక్షించుకునే మార్గాలను వివరించారు. కార్యక్రమంలో లైవ్ డెమోస్ మరియు ప్రాక్టికల్ ప్రయోగాలు నిర్వహించడం ద్వారా సైబర్ మోసాలు వాస్తవ జీవితంలో ఎలా జరుగుతున్నాయో విద్యార్థులు మరియు పట్టణ ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు. ఈ ప్రత్యక్ష ప్రదర్శనలు పాల్గొన్న వారిలో సైబర్ నేరాలపై మరింత అవగాహన కల్పించాయి. ఓటిపి మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ కాల్స్, సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు తదితర సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు పాస్‌వర్డ్‌లు, బ్యాంకింగ్ వివరాలు మరియు వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు లేదా కాల్స్ వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా వాటి నిజానిజాలను పరిశీలించాలని, తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రదర్శించిన అవగాహన వీడియోలు మరియు పి పి టి ప్రజెంటేషన్ విద్యార్థులు మరియు ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవడానికి, భవిష్యత్తులో సైబర్ నేరాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. సైబర్ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని యాదాద్రి భువనగిరి పోలీసులు సూచించారు. సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు యాదాద్రి భువనగిరి పోలీసులు నిరంతరం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సైబర్ సురక్షిత సమాజం నిర్మాణానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు లక్ష్మీనారాయణ మరియు వినోద్ కుమార్, జిల్లాలోని అందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది, అలాగే భువనగిరి పట్టణానికి చెందిన విద్యార్థులు, ప్రజలు, ప్రెస్ మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

# తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించిన జిల్లా అధికారులు - అభివృద్ధి పనులను చూసి సర్పంచ్ కి అభినందన.!



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఉన్నతాధికారులు డిపిఓ శ్రీనివాస్ రెడ్డి, డి ఎల్ పి ఓ శ్రీకాంత్ రెడ్డి, తాజ్ పూర్ జిల్లాలోనే "విద్య" ఉపాధి" డంపింగ్ యార్డ్" స్వచ్ఛభారత్" రోడ్ల పనులను అభివృద్ధికై గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ చేస్తున్న కృషిని తెలుసుకొని నేడు తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించారు. సర్పంచ్ సొంత నిధులతో జిల్లాకే ఆదర్శంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేసిన పాఠశాలను సందర్శించారు, డంపింగ్ యార్డ్ తో నాలుగు రకాల చెత్త సేకరణ పనులను డంపింగ్ యార్డ్ లో వన మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సర్పంచి సంతోష- శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులను అభినందించారు. గ్రామానికి కావలసిన నిధులను వారు చేయవలసిన పనులను సూచించారు. మీ గ్రామ అభివృద్ధి జిల్లాకే కాదు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు



(మొదటి పేజీ తరువాయి)

'ఈ పాలన ఏం బాగోలేదన్నా.. మీరొస్తేనే రైతు రాజ్యం వస్తుందన్నా.. మీ హయాం అన్నదాతలకు స్వర్ణ యుగం అన్నా..' అంటూ తమ ఆవేదన చెప్పుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాతల ఆవేదన వారి మాటల్లోనే.. పొగాకు రైతులు మిమ్మల్ని అమరావతిలో కలిశాక.. మీరు దేవరపల్లి వస్తున్నారని తెలుసుకుని చంద్రబాబు ప్రభుత్వం కిలోకు రూ.10 మద్దతు ధర పెంచింది. అయితే గ్రేడింగ్ పేరిట వ్యాపారులు ఆ మేరకు అంటే రూ.10 తగ్గించేశారు. ఈ ప్రభుత్వ మాయాజాలం ఇలా ఉంటోంది. ప్రస్తుతం కిలో రూ.170 నుంచి రూ.260 మధ్య కొనుగోలు చేస్తున్నారు. యావరేజ్ ధర రూ.230 కూడా రావడం లేదు. ఎకరాకు రూ.3 లక్షలపైనే ఖర్చవుతోంది. వ్యాపారులు సిండికేట్‌గా మారి నాణ్యమైన పొగాకును సైతం కిలో రూ.230కే తీసుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో సిండికేట్ వ్యాపారులకే మేలు జరుగుతోంది. సామాన్య రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. అన్నా.. మన ప్రభుత్వంలో దేవరపల్లి బోర్డు పరిధిలో కిలో పొగాకుకు గరిష్టంగా రూ.385 దక్కింది. యావరేజ్‌గా రూ.365 దక్కేది. ఇప్పుడా పరిస్థితి లేనే లేదు. గ్రేడింగ్ పేరుతో వ్యాపారులు సిండికేట్‌గా మారి దోచేసుకుంటున్నారు. కిలోకు ఒక్కోసారి రూ.170 కూడా దక్కడం లేదు. గరిష్టంగా రూ.260 దాటడం లేదు. 20 ఎకరాల్లో పంట సాగు చేశాను. గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయాను. మీరు దేవరపల్లి పర్యటనకు వస్తున్నారని చంద్రబాబు హడావిడిగా రూ.50 వేలు రుణం వడ్డీ లేకుండా ఇస్తానని ప్రకటించాడు. ఆ రూ.50 వేలు మూడేళ్లలో ఇస్తారంట. మన ప్రభుత్వంలో ఏడాదికి రూ.లక్ష వడ్డీ లేకుండా రుణాలిచ్చారు. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ పథకాన్ని పూర్తిగా ఎత్తేసింది. రైతులు వ్యవసాయం మానేసేలా చేస్తోంది. కేజీ పొగాకు సాగు చేసేందుకు రూ.300 ఖర్చవుతుంటే... ఇక్కడ యావరేజ్‌గా రూ.230కే కొంటున్నారు. లో గ్రేడ్ పేరుతో వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతులను దోచుకుంటున్నారు.

# వైఫల్యాలకు భయపడొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకునేలా సిద్ధం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విధానాన్ని సమూలంగా మారుస్తున్నామని స్పష్టం చేశారు. అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మంత్రి లోకేశ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువత కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలన్నదే మా లక్ష్యం. వారు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలి. ఇందుకోసం విశ్వవిద్యాలయాలను, పరిశ్రమలను మరింత దగ్గర చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, యువత నేర్చుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి, నాయకత్వం వహించడానికి అవకాశాలు కల్పిస్తున్నాం" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితమైన కాలంలో విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ఒక గొప్ప ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. పట్టా పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "ఈరోజు మీ ప్రయాణానికి ముగింపు కాదు, ఒక కొత్త ప్రయాణానికి ఆరంభం కావాలి. వైఫల్యాన్ని చూసి ఎప్పుడూ భయపడకండి. వైఫల్యం అంటే మీరు సమర్థులు కాదని కాదు, ప్రయత్నించే ధైర్యం మీకుందని అర్థం. విజయం ఎప్పటికీ ప్రయత్నం విరమించని వారినే వరిస్తుంది. ప్రపంచంలో మార్పు తేగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి" అని పిలుపునిచ్చారు. ఈ డిగ్రీ కేవలం విద్యార్థులది మాత్రమే కాదని, వారి తల్లిదండ్రుల త్యాగాలు, కుటుంబ సభ్యుల మద్దతు, గురువుల మార్గనిర్దేశం కూడా ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి 2 రోజుల పోలీస్ కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

తనతోపాటు శిక్షణ పొందుతున్న మహిళా అధికారిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఎం. ఉదయ్ కృష్ణారెడ్డిని రెండు రోజుల పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో మరింత లోతుగా విచారించాల్సిన అవసరం ఉందన్న పోలీసుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసిన ఉదయ్ కృష్ణారెడ్డి 2025 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో తనతో పాటు శిక్షణ పొందుతున్న ఓ మహిళా అధికారిని వేధించినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు జులై 18న అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు భారతీయ న్యాయ సంహిత లోని లైంగిక వేధింపులు, క్రిమినల్ బెదిరింపులతో పాటు ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. జులై 28న ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు, 29న 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నాడు. బాధితురాలు మరొకరిని వివాహం చేసుకోవడంతో, వారి ప్రైవేట్ సంభాషణలను (చాట్స్) బయటపెడతానని ఉదయ్ కృష్ణారెడ్డి బెదిరించినట్లు పోలీసులు వెల్లడించారు. వీరిద్దరికీ 2023లో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. శిక్షణ సమయంలోనూ తరచూ గొడవలకు దిగడం, ఆధిపత్య ధోరణి ప్రదర్శించడం, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం, ఆయుధాలు చూపి భయపెట్టడం వంటి చర్యలతో ఆమెను వేధించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

# సమ్మక్క –సారక్క ప్రాజెక్టుపె చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్) ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు.

# విదేశాలకు వెళ్లండి, కానీ తిరిగి రండి

విద్య, వైద్యం, రాజకీయం వంటి రంగాలను ఒక పవిత్రమైన యజ్ఞంలా (మిషన్) భావించాలని, వాటి ద్వారా లబ్ధి పొందేందుకు (కమిషన్) ప్రయత్నించరాదని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు యువతకు పిలుపునిచ్చారు. అమరావతిలోని అమృత విశ్వ విద్యాపీఠం స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, అందుకే తాను సిద్ధం చేసుకున్న ప్రసంగ పత్రాన్ని పక్కనపెట్టి మనసులోని మాటలను పంచుకుంటున్నానని తెలిపారు. దేశం పట్ల అభిరుచి (జూఖంంఅశీఅ) పెంచుకుని, అంకితభావంతో పనిచేయాలని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే యువతకు వెంకయ్యనాయుడు తనదైన శైలిలో మూడు సూత్రాల సలహా ఇచ్చారు. "విదేశాలకు వెళ్లండి, అక్కడ ఆధునిక విజ్ఞానాన్ని నేర్చుకోండి, కానీ తప్పకుండా మాతృభూమికి తిరిగి రండి" అని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడికి వచ్చాక తల్లిదండ్రులను, తాతయ్య-నానమ్మ/అమ్మమ్మలను బాగా చూసుకోవాలని, వారితో సమయం గడపాలని సూచించారు. దేశ ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం ద్వారానే జన్మభూమి రుణం,



## కిష్టంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట ప్రాథమికొన్నత పాఠశాలలో బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించారు. విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. విద్యార్థులు తెలంగాణ జానపద పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులకు బోనాల పండుగ యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను తెలియజేస్తూ మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్, ఏఏ పి సి చైర్మన్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## ధర్మాజీపేట అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 05:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో ని అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే లాభాల గురించి, తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి ఎక్కువగా వస్తుందని బాలింతలకు, తల్లులకు అంగన్వాడి టీచర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, ఉపసర్పంచ్ గాయత్రి సంజీవ్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రావు, అంగన్వాడీ టీచర్లు కాయితి ప్రమీల, మేకల అనురాధ, ఆశా వర్కర్ మేకల రమ, వి ఓ ఏ మేకల సరిత, బాలింతలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైబర్, గంజాయి, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 5జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ మండలం రాయికల్ నందు రాయికల్ ఏ.ఎస్.ఐ ఎండీ . సాయిఫుద్దీన్, భూపతిపూర్ విలేజ్ పోలీస్ ఆఫీసర్ సుమన్ చే6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సైబర్ అవేర్నెస్ గంజాయి, ట్రాఫిక్ రూల్స్, ఆండ్రాయిడ్ ప్యాకేజ్ కిట్ ఓపెన్ చేయడం వల్ల నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మీ మొబైల్ ఫోన్ అప్ ల ద్వారా లోను పొందవద్దని, అలా పొందితేచాలా ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యూ వి. రమణీ, సీనియర్ ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, వేణుగోపాల్, కమారుద్దీన్, పుష్పలత, భవాని, శైలజ, ఓ ఎస్ సాయబు పాల్గొన్నారు.



## పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 5

పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేయస్కరమని సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య అన్నారు. బుధవారం రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో గ్రామ సభ జరిపి, అనంతరం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 1 నుండి 7 వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ముర్రుపాల ప్రాముఖ్యత, గర్భిణీలు, బాలింతలు పాటించాల్సిన శుభ్రత, తీసుకోవాల్సిన ఆహారం, చేయాల్సిన వ్యాయామాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే భోజనంలోని పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తునికి రంజిత్, గ్రామ కార్యదర్శి రాజేష్, అంగన్వాడీ టీచర్లు, అనురాధ, లలిత, ఆశా వర్కర్లు సత్యవతి, రజిత వివో ఏలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# లోకకళ్యాణం, వర్షాలు కురవడానికై శ్రీరామ హృదయ కలశం...

### చిన్న జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా ఘనంగా శ్రీరామ హృదయ కలశ యాత్ర...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 5

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా, లోకకళ్యాణం, సనాతన ధర్మ పరిరక్షణ, ధర్మ సంస్థాపన లక్ష్యాలతో వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "శ్రీరామ హృదయ కలశ యాత్ర -- శ్రీరామ పాదయాత్ర" రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనారసింహ స్వామివవారి ఆలయంలో జరిగింది. గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సంజీవ్ చారీ, ఆలయ చైర్మన్ జక్కుల చంద్రశేఖర్, ఆలయ సభ్యులకు వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, కలశాన్ని, జీయర్ స్వామి వారి చిత్రపటాన్ని అందజేసారు. ఈ కలశాన్ని సర్పంచ్ , ఆలయ వైస్ చైర్మన్ బొల్లె భూమనర్సు చిన్నయ్య, కొమ్ము దిలీప్, జక్కుల విద్యాసాగర్, రొండ్ల రాజేశం పీలి నర్సారెడ్డి, , నెల్లురి శ్రీనివాస్, మహేందర్ బాబు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు ఘన స్వాగతం పలికి "జై శ్రీరామ్", "శ్రీరామ జయరామ్ జయ జయ రామ్" నామస్మరణలతో కలశాన్ని శ్రీ లక్ష్మీనారసింహ దేవాలయానికి తీసుకెళ్లారు. ఆలయ అర్చకులు కాకుస్తం వెంకట రమణమాచార్యులు, వెంకట కృష్ణమాచార్యులు, శ్రీపెరంబుదూరి ప్రదీపాచార్యులు శ్రీరామ అష్టోత్తర శతనామావళితో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ప్రజాప్రతినిధులు, భక్తులు "శ్రీరామ" నామస్మరణ చేస్తూ అక్షింతలను గింజలను కలశంలో సమర్పించి శ్రీరాముని అనుగ్రహం కోరుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి బాధ్యులు వెంకటకృష్ణమాచార్యులు మాట్లాడుతూ శ్రీమన్నారాయణ సేవా పరంపరలో భాగంగా జీయర్ స్వామివారి దివ్య ఆశీస్సులతో దేశవ్యాప్తంగా 70వ తిరునక్షత్ర ప్రయుక్త శ్రీరామ హృదయ కలశ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 29 నుండి అక్టోబర్ 26, 2026 వరకు 90 రోజుల పాటు ప్రతి గ్రామంలో "శ్రీరామ పాదయాత్ర -- ఇంటింటి సత్సంగం" నిర్వహిస్తూ, ప్రతి రోజు ఉదయం 6 గంటలకు విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీరామ



నామసంకీర్తనం, భజనలు, సత్సంగాలు నిర్వహించడం ద్వారా ప్రతి ఇంటిలో ఆధ్యాత్మిక చైతన్యం, శ్రీరామ భక్తి పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, భారతదేశం విశ్వగురువుగా ఎదగాలని, దేశద్రోహుల, శత్రుదేశాల కుతంత్రాలు పటాపంచలై ధర్మస్థాపన జరగాలని, ధర్మపాలకులకు రక్షణ కలగాలనె సంకల్పాలతో ఈ యాత్ర కొనసాగుతోందన్నారు. రాయికల్ మండలంలోని ప్రతి గ్రామ దేవాలయంలో రోజుకో గ్రామంలో శ్రీరామ హృదయ కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్ని కలశాలను హైదరాబాద్ ఆశ్రమానికి తీసుకెళ్లి, జీయర్ స్వామివారి సప్తతి (70వ) తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా దివ్యసాకేతంలో సాకేత శ్రీరాముడికి 1008 శ్రీరామ హృదయ కలశాలతో మహాభిషేకం నిర్వహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమం లో మారంపెల్లి గంగాజల, కట్ట స్వప్న, గుండోజి రాజమణి, అమరగొండ మాధురి, వాసాల లావణ్య బండి సునీత సుమలత, భక్తులు పాల్గొన్నారు....

# పోలీసు నియామకాల్లో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి:విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 5: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 7,437 ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాల్లో వికలాంగుల హక్కుల చట్టం--2016 (ఆర్‌పీడబ్ల్యూడీ చట్టం) ప్రకారం దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేసి, సుమారు 300 పోస్టులను రోస్టర్ ప్రకారం కేటాయించాలని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, పోలీసు శాఖలో దివ్యాంగులకు అనువైన పోస్టులను శాస్త్రీయంగా గుర్తించి, పోస్టుల వారీగా రోస్టర్‌ను ప్రకటించాలని కోరారు. దివ్యాంగులకు అనుకూలం కాని పోస్టులు ఉంటే, వాటిని వికలాంగుల హక్కుల చట్టం--2016 నిబంధనలకు అనుగుణంగా స్పష్టమైన మినహాయింపు ఉత్తర్వులతో ప్రకటించాలని సూచించారు.ఎలాంటి కారణాలు చూపకుండా దివ్యాంగులను పూర్తిగా నియామకాల ప్రక్రియ నుంచి దూరంగా ఉంచడం రాజ్యాంగ స్ఫూర్తికి, వికలాంగుల హక్కుల చట్టానికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీసు నియామక మండలి వెంటనే నోటిఫికేషన్‌ను పునఃసమీక్షించి, దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ పోస్టుల వారీగా రోస్టర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దివ్యాంగుల హక్కులను పరిరక్షిస్తూ వారికి సమాన ఉపాధి అవకాశాలు కల్పించాలని, 7,437 పోస్టుల్లో సుమారు 300 పోస్టులను దివ్యాంగులతో భర్తీ చేసి ప్రభుత్వ నిబద్ధతను చాటుకోవాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో రాజ్యాంగబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగించి దివ్యాంగుల రిజర్వేషన్ హక్కును సాధించుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, విశ్వవిద్యాలయాల



దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్. అశోక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీ ఆంజనేయులు గౌడ్, మొరిగాడి నరసింహ గౌడ్, మొక్క ఉపేందర్, ధనమ్మ, జనమ్మ, కర్ణాకర్, వెంకటేష్, జగన్, వెంకట్‌తో పాటు దివ్యాంగ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

### టి ఎస్ సి విరాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు05( వార్త మిర్రర్): తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్ట్ బారాసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత వలన అనేక ఆర్థిక భారం ఏర్పడుతుంది కాబట్టి రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సకాలంలో వర్షాలు కురవక నష్టపోయిన పత్తి రైతులకు ఎకరానికి 5000 నుంచి 10000 నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక రాష్ట్ర నాయకులు ఆర్బి రాములు, రైతులు ఈసం సత్యం, అనేకమంది కార్యకర్తలు సామాజికవేత్తలు పాల్గొన్నారు



# కొండమల్లెపల్లి లో ప్రభుత్వ పాఠశాలలు ఖాళీ...!!!

**మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు కిటకిట..!**
**మండల కేంద్రంలో సుమారుగా 3,000 మంది విద్యార్థులు**
**మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల్లోనే ఎందుకు..?**
**జిల్లా,మండల,విద్యాశాఖ పర్యవేక్షణ ఎక్కడ విఫలమైంది..?**
**ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసం తగ్గడానికి కారణాలేమిటి..?**





కొండమల్లేపల్లి ఆగస్టు 05 వార్త మిర్రర్:::::

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం

కొండమల్లెపల్లి మండల కేంద్రంలో సుమారు 3,000 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది? ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి విద్యాశాఖ తీసుకున్న చర్యలేమిటి? అనే ప్రశ్నలు తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు లేవనెత్తుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ, ఎందుకు ఎక్కువ మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపుతున్నారు? ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరతా? నాణ్యమైన బోధన లోపమా? లేక ప్రజల్లో ఏర్పడిన అభిప్రాయమా? అనే అంశాలపై సమగ్ర సమీక్ష అవసరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.మండల విద్యాధికారి కార్యాలయం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల నమోదు పెంపు, ప్రైవేట్ పాఠశాలల పర్యవేక్షణ వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నదా? జిల్లా విద్యాశాఖ అధికారులు మండలాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి .ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రజాధనంతో వేతనాలు పొందుతున్న నేపథ్యంలో, ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాల వైపు ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారా? విద్యార్థుల నమోదు పెంచేందుకు ఇంటింటికీ వెళ్లి బడిబాట కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు:::::**

మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత అధికారులు ఎప్పుడైనా అంచనా వేశారా..!గత మూడు సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఎందుకు తగ్గింది అనే ప్రశ్నలకు అధికారుల వద్ద సమాధానాలు ఉన్నాయా..!ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకున్న ప్రత్యేక చర్యలేమిటి ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, గుర్తింపు, నిబంధనల అమలుపై ఎన్ని తనిఖీలు జరిగాయి?మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి ఈ పరిస్థితిపై ప్రజలకు సమాధానం చెబుతారా..! ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసాన్ని పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

**ప్రజల ఆకాంక్ష::::**

ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు చిరునామాగా మారాలని, ప్రతి పేద విద్యార్థికి సమాన విద్యావకాశాలు కల్పించాలని, విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని ప్రజలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

**అధికారుల సమన్వయ లోపం:::::**

గత వారం పది రోజులుగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఒక ప్రైవేటు పాఠశాలపై వార్తా కథనాలు వచ్చిన విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా స్థాయిలో మండల స్థాయిలో వినతి పత్రాలు అందజేసిన సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేయడంలో పలు అనుమానాలకు తావు తీస్తుంది ఇది ఇలా ఉండగా ఒకే స్కూలుపై విద్యార్థి సంఘాలు పలుసార్లు వినతి పత్రాలు ఇచ్చిన జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు వినరు అనే ప్రశ్నలకు సమాధానాలు లేకుండా పోయాయి అంతేకాకుండా ఇంత జరుగుతున్న ఈ విషయంపై నోరు మెదపని జిల్లా మండల స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదు దీనికి గల కారణాలను అధికారుల యొక్క వివరణలు తెలపాల్సిందిగా సంఘాల విద్యార్థి నాయకులు కోరుతున్నారు..






# దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దారుణ పరిస్థితులు..!

**మూత్ర పరీక్షల (శాంపిల్) డబ్బాలను మళ్లీ వినియోగిస్తున్న ల్యాబ్ సిబ్బంది?**

**రోగులకే ఖాళీ డబ్బాలు కడిగించి మళ్లీ వినియోగం..!**

**శాంపిల్ సేకరణ డబ్బాలను మళ్లీ వినియోగించడం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణమేనా?**

**డబ్బాల కొరత ఉంటే ఇప్పటివరకు ఎందుకు పరిష్కరించలేదు?**

**రోగులతోనే వాటిని శుభ్రం చేయించడం ఎంతవరకు సమంజసం?**

**ల్యాబ్ టెక్నీషియన్‌పై ప్రకటించిన చర్యలు ఏమయ్యాయి?**

**రోగులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో యంత్రాంగం ఎందుకు విఫలమవుతోంది?**

**ప్రభుత్వ వైద్యులు విధి నిర్వహణలో పూర్తిస్థాయిలో బాధ్యత వహిస్తున్నారా?**






దేవరకొండ ఆగస్టు 05 వార్త మిర్రర్ :

దేవరకొండ ప్రభుత్వ ఏరియా

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల ఆరోగ్యం, పరిశుభ్రతకు సంబంధించిన నిబంధనలు అమలవుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మూత్ర పరీక్షల (శాంపిల్) సేకరణ కోసం ఉపయోగించే ఖాళీ డబ్బాలను తిరిగి రోగులతోనే శుభ్రం చేయించి మళ్లీ వినియోగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ల్యాబ్ సిబ్బందిని ప్రశ్నించగా, "కొన్ని రోజులుగా ఇదే విధానం కొనసాగుతోంది. ఆసుపత్రిలో డబ్బాల కొరత ఉంది" అని ల్యాబ్ సిబ్బందే బహిరంగంగా ఒప్పుకున్నారు.

### సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు... చర్యల హామీ



దేవరకొండ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ల్యాబ్లో జరుగుతున్న విషయంపై గత రెండు రోజుల క్రితం ఈ అంశాన్ని పాత్రికేయులు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లి వివరణ కోరగా, సంబంధిత ల్యాబ్ టెక్నీషియన్‌కు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెమో జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో రెండు రోజులు గడిచినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకున్నారా? లేక మాటలకే పరిమితమయ్యారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### రోగులకు కనీస వసతులూ కరువేనా

దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొంతమంది రోగులకు ఆఫీస్ బెంచీలు లేదా అనువుకాని ప్రదేశాల్లోనే సెలైన్ ఎక్కిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

### వైద్యుల విధి నిర్వహణపై ప్రశ్నలు:::::

దేవరకొండప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సమయానికి వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? విధి వేళలను కచ్చితంగా పాటిస్తున్నారా? లేక ప్రభుత్వ ఆసుపత్రిని నిర్లక్ష్యం చేసి ప్రైవేట్ వైద్య సేవలకే ప్రాధాన్యం ఇస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

### ప్రజల ప్రశ్నలు... అధికారుల సమాధానం ఏంటి

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇటువంటి ఆరోపణలు నిజమైతే, వాటిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు రోగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కి వినతిపత్రం

### చౌటుప్పల్,వలిగొండ రహదారి పనుల్లో జాప్యం.

### మునుగోడు నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 05

చౌటుప్పల్--వలిగొండ రహదారి ఈ ప్రాంత ప్రజలకు అత్యంత కీలకమైన మార్గం. ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నారు.కానీ ఎంతోకాలంగా ఈ రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము, గుంతలు, ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు సైతం ప్రమాదంలో పడుతున్నాయి.ప్రజల పన్నుల డబ్బుతో చేపట్టిన అభివృద్ధి పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి. ఈ జాప్యానికి బాధ్యులు ఎవరు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం, సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులపై ఉంది.ప్రభుత్వానికి మా స్పష్టమైన డిమాండ్ ఏమిటంటే,రహదారి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. పనుల నాణ్యతను కచ్చితంగా పర్యవేక్షించి, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలి.ప్రజల సమస్యలపై మేము నిరంతరం పోరాడుతాం. ఈ రహదారి పూర్తయ్యే వరకు ప్రజల తరఫున మా గొంతు వినిపిస్తూనే ఉంటాం. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇకనైనా ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాం.ప్రజల కోసం ప్రజల పక్షాన ప్రజల గొంతుకగా మా పోరాటం కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోశాధికారి మాద రమేష్ , మస్కు ఉదయ్, కత్తుల నర్సింహా,రమేష్,రఘునాథ్,సాయి తేజ, తగరం నర్సింహా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆషాఢ మాసం బోనాల జాతర

వార్త మిర్రర్, మందమర్రి ఆగస్టు 5:

పట్టణం లోని విద్యానగర్ మేకల మండి ఆధ్వర్యంలో రామన్ కాలనీ ఫ్లై ఓవర్ వద్ద బుధవారం ఆషాఢ మాస బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం ఎత్తుకొని శివసతులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమ్మవార్లకు బోనాల సమర్పించడం మన ఆనవాయితీ అని మైసమ్మ తల్లి దయవల్ల రాష్ట్ర ప్రజలు,పట్టణ ప్రజలు సింగరేణి కార్మికులు రైతులు అమ్మవారి దీవెనలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఓదెలును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్,కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, శివసత్తులు మహిళా భక్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## లాలాపేట్ వార్డు కార్యాలయంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్ట్ 5 : లాలాపేట్ వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు జీడీ అమర్‌నాథ్ గౌడ్, సుధాకర్ తదితరులు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు, సవరణల ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని వారు సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అధికారులు పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న - కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 05( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఉప్పరగొని లింగయ్య దశదిన కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు ఉప్పరగొని యాదయ్య, నిమ్మల నాగేష్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, పల్లె నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రేవనపల్లి గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు కిరణ్, ఉప్పరగొని జంగయ్య, బద్దుల యాదగిరి, శికీల మెట్ల సాయి, బానోతు గణేష్ పాల్గొన్నారు.

# వాటర్ పైప్ లైన్ కు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 05

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని17వ వార్డులో వాటర్ పైప్ లైన్ పనులకు మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేసినారు.ఈ సందర్భంగా మాట్లాడుతు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ అంచలంచెలుగా అభివృద్ధి చేస్తాం 17వ వార్డులో ఏలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వర సాయిలు ద్వారా మా దృష్టికి తీసుకువస్తే మీ సమస్యలుత్వరగా పరిష్కరిస్తాం అన్నారు.అమృత స్కీం ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చి నీటిని సరఫరా చేసే కార్యక్రమం త్వరలోనే చేపడతాము. మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ పస్తం గంగరాములు, పీసీసీ జవహర్ బాల్ మంచ్ కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, మాదాని ఎల్లప్ప, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ సునీల్, తుమ్మల అరుణ,గుండాల సునీత, ముత్యాల రాములమ్మ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# జైల్ భరో నీ జయప్రదం చేయండి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపు






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 05

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం ఎత్తివేయాలని ,వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకం రద్దు చేసి పాత పథకాన్ని కొనసాగించాలి ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం, అందోల్ మాతా ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ ల జనరల్ బాడీ సమావేశాలు జరిగాయి.ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు నోటిఫై చేస్తూ, కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని,రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, 'హైర్ ఫైర్' విధానాలు తీసుకురావడం, కనీస వేతనాలు, సామాజిక భద్రతను పక్కనబెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పంటల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని, రుణవిమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు.2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు కుట్రలను నిలిపివేయాలని, అలాగే ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో, కార్పొరేట్ పెట్టుబడిదారులు మరియు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఏకమై పోరాడాలని ఆయన కోరారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో ఆందోళనల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి యండి పాషా, మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దౌడి యాదగిరి నాయకులు అంజయ్య, నరసింహ, సుదర్శన్ ,పాండు ,మల్లయ్య, తిరుమలేష్ ,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..